క్లుప్తంగా

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన బిశ్వరంజన్ మహంతి


మంత్రితో మాట్లాడుతున్న మహంతి

నల్లగొండ: డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో అభిప్రాయ సేకరణ చేస్తున్న ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ, నల్లగొండ పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతి శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నల్లగొండలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్ల గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ రాంనగర్ ఫీడర్ పరిధిలో షిఫ్టు, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాలైన మిర్యాలగూడ రోడ్, శామ్సనగర్, భారత్ గ్యాస్ ఏరియా, దారుపాష కాలనీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత సతీమణి మృతి


మంజుల (ఫైల్)

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యావేత్త, రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత సోమగాని శంకర్‌గౌడ్ సతీమణి మంజుల అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. మంజుల మృతదేహాన్ని పలు విద్యాసంస్థల అధినేతలు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా కన్వీనర్‌గా హరి

నల్లగొండ టూటౌన్: తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యూత్ జిల్లా కన్వీనర్‌గా ఏరుకొండ హరి నియమితులయ్యారు. శుక్రవారం కన్వీనర్ రాధారపు భిక్షపతి ఉత్తర్వులు అందజేశారు.

సౌండ్ సిస్టం బహూకరణ

చిట్యాల: పట్టణంలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్‌కు కస్తూరి ఫౌండేషన్ వారు రూ.20 వేల విలువ గల సౌండ్ సిస్టంను శుక్రవారం ఆ పాఠశాలలో అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సుశీల, ఉపాధ్యాయులు చిలుకరాజు శ్రీనివాస్, ఏ.పద్మజ, కవిత, సైదులు, ప్రసన్న, మంజుల, సాదిక్, సౌమ్య, కుసుమ, నవీన్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

కనగల్: కుమ్మరి కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం డిమాండ్ చేశారు. దర్వేశిపురం స్టేజీ వద్ద శుక్రవారం జరిగిన కుమ్మర సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ రాధారపు భిక్షపతి, కొ కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ ఎగిరిశెట్టి అనిత, ఏరుకొండ హరి పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోండి

చండూరు : పత్తి పండించిన ప్రతి రైతు సీసీఐలో వ్యక్తిగతంగా అమ్మాలంటే తమ ఫోన్‌లో కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఏఓ చంద్రిక శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫోన్ నంబర్ యాక్టివేషన్‌లో లేనివారు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద యాక్టివేషన్ చేయించుకోవాలన్నారు.

వసతి గృహాల్లో ఎస్సీలకు అవకాశం కల్పించాలి

నల్లగొండ: ప్రతి ఎస్సీ విద్యార్థికి వసతి గృహాల్లో అవకాశం కల్పించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో శుక్రవారం కేవీపీఎస్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బొల్లు రవీందర్, మారుపాక కిరణ్, నవదీప్, సైఫ్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న శంకరాచారి

చిట్యాల: నేరడ గ్రామానికి చెందిన వడ్డెపల్లి నర్సింహ గురువారం మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి చదువుకున్న 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థి కాసోజు శంకరాచారి శుక్రవారం మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి స్నేహితులు ఆవుల శ్రీను, వడ్డగాని సైదులు, వీరమల్ల శ్రీను, ఐతగాని వేణు, మిర్యాల మల్లికార్జున్, చేన్నోజు సుందరాచారి, వడ్డెపల్లి నగేష్, కడారి వెంకన్న పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

నల్లగొండ టూటౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. బీసీ సామాజిక న్యాయం కోసం శనివారం జరిగే బీసీల బంద్‌కు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన అన్నారు.జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి


నార్కట్‌పల్లి: అభివాదం చేస్తున్న బీసీ సంఘాల జేఏసీ నాయకులు

కరపత్రాల పంపిణీ

నల్లగొండ టౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జరిగే బీసీ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ నల్లగొండలో శుక్రవారం వివిధ వ్యాపార సంస్థలను బీసీ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐతగోని జనార్దన్‌గౌడ్, బకరం శ్రీనివాస్, పాల్వాయి రవి, కర్నాటి యాదగిరి, గండిచెరువు వెంకన్న నాగరాజు పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

నకిరేకల్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ ఐక్యకార్యాచరణ సమితి తలపెట్టిన బీసీ బంద్‌కు నకిరేకల్ కాంగ్రెస్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు బంద్‌లో పాల్గొనాలని కోరారు.

బంద్‌కు బీఆర్‌ఎస్ మద్దతు

నకిరేకల్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టబోయే బంద్ ఫర్ జస్టిస్‌కు బీఆర్‌ఎస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నార్కట్‌పల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ శనివారం నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం నార్కట్‌పల్లిలో మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అందోజు మహేందర్ అధ్యక్షతన జరిగిన కుల సంఘాల సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. ఐతరాజు యాదయ్య, వేముల నరసింహగౌడ్, ముద్దం నరసింహగౌడ్, రాధారపు భిక్షపతి, దూదిమెట్ల సత్తయ్యయాదవ్, సట్టు సత్తయ్య, చెన్నారపు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, గర్దాసు వెంకటేశ్వర్లు, మిర్యాల రాములు, బెల్లి లింగయ్య, నిమ్మనగోటి వెంకన్న, చొల్లేటి శ్రీనివాసాచారి, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, శ్రీశైలంచారి, సత్యనారాయణచారి, రాము పాల్గొన్నారు.

మునుగోడు: బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ కోరారు. శుక్రవారం మునుగోడులో బీసీ సంఘాలు, అఖిలపక్ష నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల మండల అధ్యక్షులు మందుల సత్యం, పెంబళ్ల జానయ్య, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటచారి, బూడిద మల్లికార్జున్, ఆనగంటి కృష్ణ, మిర్యాల వెంకన్న, మాలిగ యాదయ్య, తిరిపారి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, నర్సింహ, సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం చేపట్టనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ సంఘం నాయకులు శుక్రవారం కేతేపల్లిలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, బీసీ సంఘం నాయకులు జటంగి వెంకటనర్సయ్యాదవ్, కోట పుల్లయ్య, బయ్య ముత్తయ్య, ఎస్.మంగమ్మ, వెంకట్‌గౌడ్, జటంగి సైదులు, కిరణ్, ఎర్రయ్య, రాంలింగయ్య పాల్గొన్నారు.

శాలిగౌరారం: బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం నిర్వహించతలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘం మండల నాయకుడు భూపతి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

మర్రిగూడ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బీసీ బంద్‌ను పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కడం ముత్యాలుగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.

తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన


రామగిరి (నల్లగొండ): తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

రామగిరి (నల్లగొండ): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నల్లగొండలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ దేవయ్య, కురుపాటి కమలమ్మ, మాసారం వెంకన్న, మల్లేపల్లి రాంబాబు, బీపంగి యాదయ్య, బీపంగి చంటి, బొజ్జ నవీన్, శ్రీకాంత్, పందుల వెంకటేష్, గుసుగుంట రవి, బొజ్జ అభి, బొజ్జ ఇస్తానంద్, సతీష్, నాగరాజు, మధు పాల్గొన్నారు.

సీజేపై దాడిని నిరసిస్తూ ర్యాలీ

కేతేపల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేతేపల్లిలో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీజేపై దాడి చేసిన వ్యక్తికి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లి తహసీల్దారు రమాదేవికి వినతిపత్రం అందజేశారు. చెరుకు రోషయ్య, మాచర్ల సుదర్శన్, ఏసయ్య, ఇరుగు రఘు, వంగూరి వెంకటేష్, నాగేందర్ పాల్గొన్నారు.

నాంపల్లి: సుప్రీంకోర్టు సీజే గవాయ్‌పై దాడికి నిరసనగా నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం భూషిపాక ఏడుకొండలు, భూషిపాక నరేష్, జోగు యాదయ్య, నారపాక విజయ్, ఆక శివ, యాదయ్య, భూషిపాక లక్ష్మయ్య, అంబేద్కర్, గాదపాక సురేందర్, గాదపాక యాదగిరి, ఆకులపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కనగల్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కందుల మోహన్ శుక్రవారం తహసీల్దార్ బి. పద్మకు వినతిపత్రం అందజేశారు. వారివెంట కమలమ్మ, రాంబాబు ఉన్నారు.

శాలిగౌరారం: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి ప్రయత్నించిన ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల కండువాలను ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను, లింగప్రసాద్, సాయి, శివ, భిక్షం, మాచర్ల ప్రతాప్, ముత్తయ్య, బట్ట సైదులు, జానయ్య, నర్సింహ, వేముల సాయి, అనిల్, యాకోబు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన


చిట్యాల: వట్టిమర్తిలో సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కట్టంగూర్ : సీపీఆర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి పి వెంకటేష్ అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సీపీఆర్‌పై ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి నర్సిరెడ్డి, సీహెచ్‌ఓ వి.నర్సింహారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు తవిడబోయిన నర్సయ్య, శ్యామల హరీష్, మద్ది ఉపేందర్‌రెడ్డి, కడవేరు మల్లికార్జున్, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం నో టుబాకో డే నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధి రావడానికి గల కారణాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు నివారణకు చేయాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం ఎన్.యాదయ్య, ఉపాధ్యాయులు ఆనంద్, సూర్యప్రకాష్, నీరజ, చంద్రయ్య, అనీస్‌ఫాతీమా, నర్సింహ, ఏఎన్‌ఎం నాగమణి పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): సీపీఆర్ విధానంపై నల్లగొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆస్పత్రి అనస్తీషియా విభాగం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్యవసర సమయంలో గుండెపోటు వచ్చినప్పుడు చేయాల్సిన సీపీఆర్‌పై ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి, నల్లగొండ మెడికల్ కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: గుండెపోటు వచ్చిన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మండల వైద్యాధికారి సూర్యశిల్ప అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సీపీఆర్‌పై వైద్య, 108 సిబ్బందితో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందికి శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సీపీఆర్ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తా

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన దోటి రమేష్ అనారోగ్యానికి గురై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. కాగా రమేష్‌కు మంజూరైన రూ.5 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ చెక్కును శుక్రవారం రమేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గ ప్రజల్లో ఏఒక్కరు అనారోగ్యానికి గురైనా వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా లేదా తన సొంత డబ్బులతో వారికి అవసరమైన వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే

కిష్టాపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్‌కు 20 రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం అంజయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ప్రభుత్వ మందులు వాడండి

నకిరేకల్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న మందులు వాడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నకిరేకల్ మండల శాఖ ఆధ్వర్యంలో న కిరేకల్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించే మందులు ప్రైవేటు కంపెనీల మందులకు దీటుగా పనిచేస్తాయని కౌన్సిల్ జనరల్ సెక్రటరీ జగన్ తెలిపారు.

మహంతికి వినతి

నల్లగొండ: డీసీసీ అధ్యక్ష పదవి గుమ్మల మోహన్‌రెడ్డికి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వ రంజన్ మహంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం, ఖాజా, సర్వర్, మోహి, సలీం, సాదత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా గుమ్మల మోహన్‌రెడ్డిని ఎంపిక చేయాలని కోరుతూ శుక్రవారం నల్ల గొండలో ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వరంజన్ మహంతికి పలువురు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పాదం అనిల్ కుమార్, నల్లగొండ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, కట్ట అనంతరెడ్డి, నాంపల్లి నరసింహ, నాంపల్లి భాగ్య, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, సతీష్, రంజిత్, బొడ్డుపల్లి రాజేష్ క్రిస్టియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న మైనార్టీ నాయకులు

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర


కేతేపల్లి : కొర్లపహాడ్ కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఏఓ పురుషోత్తం

కేతేపల్లి: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం అన్నారు. కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం, కొర్లపహాడ్, ఇనుపాముల, కొండకిందిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఏఓ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూకొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఏఓ వెంట పీఏసీఎస్ మానిటరింగ్ ఆఫీసర్ వంశీ, ఏఈఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

కనగల్: కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ బి పద్మ, ఎంపీడీఓ కే సుమలత అన్నారు. శుక్రవారం వేమిరెడ్డిగూడెం, పగిడిమర్రి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌ఐ డి. సునీత, ఏపీఎం దాసరి మైసేశ్వర్‌రావు, ఏఈఓ కీర్తన, సీసీ ఇద్దయ్య, మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, సుంకిరెడ్డి కృష్ణవేణి, కృష్ణారెడ్డి,, గోలి జాగాల్ రెడ్డి, ఏమిరెడ్డి పద్మ నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి


సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

కట్టంగూర్ : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఆర్‌డీఓ యామిని అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కట్టంగూర్ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై ప్రజా వేదిక నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులపై సోషల్ ఆడిట్ డీఆర్‌పీలు నివేదికను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.6,01,05,535 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు రూ.5,87,66,440, సామగ్రికి రూ.13,39,095 చెల్లించినట్లు అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీలో ఉపాధి సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ.266 రికవరీ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎస్‌టీఎం వేణు, డీపీఓ చకిలం వేణుగోపాల్‌రావు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి గౌతమి, ఎస్‌ఆర్‌పీ సాయిలు, ఎంపీఓ స్వరూపారాణి, ఏఈ జమీల్, ఏపీఓ కడెం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి: మండలంలోని భీమారం గ్రామానికి చెందిన కోట శ్రీకాంత్ కుమారుడు కోట అభిషేక్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అభిషేక్ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా మంజూరైన రూ.50వేల ఎల్‌ఓసీ పత్రాన్ని శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్‌యాదవ్, నాయకులు గుత్త మాధవరెడ్డి, కోట శ్రీనివాస్, సుక్క వినయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథను ఆశ్రమంలో చేర్పించిన గ్రామస్తులు

మునుగోడు: మండలంలోని గూడపూర్ గ్రామానికి ఇటీవల వచ్చిన ఓ అనాథను ఆ గ్రామస్తులు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాక గ్రామంలోని అనాథాశ్రమంలో చేర్పించారు. వివరాలు.. యూపీలోని కైరా గ్రామం నుంచి మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తి పుట్టపాక గ్రామానికి వచ్చాడు. గ్రామస్తులు ఎన్నిమార్లు కుటుంబ సభ్యుల వివరాలు అడిగినా ఆ వ్యక్తి చెప్పలేకపోతున్నాడు. దీంతో ఆ గ్రామానికి చెందిన కమ్మంపాటి నర్సింహ, జమ్ముల నరేష్, మేకల స్వామిలు అనే యువకులు అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం పోలీసుల సహకారంతో అనాథాశ్రమంలో చేర్పించారు. దీంతో ఆ యువకులను గ్రామస్తులు అభినందించారు.

‘సాక్షి’ పై కక్ష సాధింపు చర్యలు ఆపాలి

- ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ సంఘాల నేతలు, పార్టీల నాయకులు
- అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన ప్రదర్శన




నల్లగొండ టూటౌన్ : నిరసన తెలుపుతున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు


చండూరు : ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్ : ఏపీలో చంద్రబాబు ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ‘సాక్షి’ మీడియాపై దాడులు, కక్ష సాధింపు చర్యలు వెంటనే ఆపాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తూ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నిజాలను నిర్భయంగా రాసే సాక్షి మీడియాపై, జర్నలిస్ట్‌లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ మాట్లాడుతూ సాక్షి మీడియాను అణగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడుతే సహించబోమన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖైరెడ్డ చంద్రశేఖర్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హరించేవిధంగా, నచ్చని మీడియాపై అక్రమ కేసులు పెడుతోందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం నకిలీ మద్యం కేసులో నిజాలను వెలికి తీయకుండా సాక్షి మీడియాపై కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది గణేశ్, పాశం అశోక్ రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, అశ్వాక్, మీసాల శ్రీనివాస్, సయ్యద్, సల్వాది జానయ్య, లింగయ్య గౌడ్, కృష్ణ, దశరథ, రాంప్రసాద్, గిరి, మధు, వినోద్, ఫొటో, వీడియో జర్నలిస్టులు కంది భజరంగ్‌ప్రసాద్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, కంది శ్రీనివాసప్రసాద్, ఆకాశ్, వెంకన్న, ఏడీవీటీ సిబ్బంది వెంకట్ రెడ్డి, జానకిరాములు, సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు.

సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన

నకిరేకల్ : ×సాక్షి×ఎడిటర్ ధనంజయరెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు.. విచారణ పేరుతో నిర్బంధకాండకు వ్యతిరేకంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో నల్లబ్యానర్‌తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అక్రమ కేసులు ఎత్తివేసి పత్రిక స్వేచ్ఛ, హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఏపీలో సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డిపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. సాక్షిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులుమాదిగ మాట్లాడుతూ సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు, నిర్బంధాల పేరుతో పత్రిక స్వేచ్ఛను కాలరాయవద్దన్నారు. సాక్షి దినపత్రిక నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్లకొండ రామసాయిలుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎంపీపీ లింగాల మల్లేశ్వరివెంకన్న, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్నగౌడ్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు ఏర్పుల తాజేశ్వర్, ఆరుర్రి వెంకటేశ్వర్లు, తిరుగుడు రవి, గోలి పద్మ, వంటిపాక అంబేద్కర్, జమదగ్ని, గుడుగుంట్ల సాయన్నగౌడ్, జర్నలిస్టులు సుద్దాల వంశీకృష్ణ, రేపాల సతీష్, విజయ్‌కుమార్‌రెడ్డి, శిరస్సు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, సాయి, భిక్షం, మాచర్ల రాములు, నాగార్జునరెడ్డి, నర్సింహ, గడగోజు రవీంద్రాచారి, శంకర్, రాములు, సలీం పాల్గొన్నారు.

‘సాక్షి’ పై కక్ష సాధింపు సరికాదు

చండూరు : సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై కక్ష సాధింపు సరికాదని అఖిల పక్ష నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, పత్రికలపై కక్ష సాధింపు సరికాదని పేర్కొంటూ శుక్రవారం చండూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద ప్రెస్‌క్లబ్, అఖిల పక్ష నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ ఏఓ పద్మకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసే పనిలో భాగంగా అధికార పక్షానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని పత్రికలను, పత్రిక యాజమాన్యాలను వేధించడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లవేళలా మీడియాకు అండగా ఉంటుందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ మాట్లాడుతూ సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అన్నారు. ఈ చర్యతో ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్లేనని మీడియాపై అధికారపక్ష దాడులను ఖండిస్తూ మీడియాకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ మాట్లాడుతూ సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మీడియా తన పని తాను చేస్తే, అధికార పక్షానికి ఎందుకంత ఉలికిపాటు అన్నారు. బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ మాట్లాడుతూ అధికారం ఏపార్టీకి శాశ్వతం కాదని, అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదని హితవుపలికారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు వెంకన్న, అఖిల పక్ష నాయకులు, మీడియా ప్రతినిధులు బోయపల్లి చంద్రశేఖర్, వంగూరి నగేష్, కర్నాటి వెంకటేశం, వరికుప్పల సురేష్, నల్ల స్వామి, జక్కలి నాగరాజు, బోయపల్లి రమేష్, గంట శ్రీను పాల్గొన్నారు.